'జగనన్న సురక్ష'తో సత్వర సంక్షేమం




చిత్తూరు: సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, బంగారుపాళెం: సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు

- ప్రారంభించిన ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, ఎంఎస్ బాబు
- ఇంటింటికీ వెళ్లి వివరాల నమోదు
- 11 రకాల సేవలు

చిత్తూరు అర్బన్: ప్రజలకు మేలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం చిత్తూరు నగరంలోని 1, 7వ వార్డు సచివాలయాల్లో ప్రారంభించారు. 7వ వార్డు సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు మేయర్ అముద, కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు ఉచితంగా సర్టిఫికెట్లను పంపిణీ చేయడం, ప్రజల సమస్యలను వారి ఇళ్ల వద్దకే వెళ్లి అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు, వార్డు కార్యదర్శులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా వారికి ఏమైనా సర్టిఫికెట్లు కావాలా అని తెలుసుకుని అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. నగర మేయర్ అముద మాట్లాడుతూ సర్టిఫికెట్ల కోసం గతంలో డబ్బులు చెల్లించాల్సి ఉందని, అయితే జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వీటిని ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. కమిషనర్ అరుణ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వలంటీర్లు, వార్డు కార్యదర్శులు ప్రతి ఇంటికీ వెళ్లి వారికి ఎలాంటి సర్టిఫికెట్లకు కావాలో అడిగి తెలుసుకుని, అందుకు సంబంధించిన రికార్డులను ముందస్తుగానే సేకరించనున్నట్లు తెలిపారు. వీరికి ముందుగానే టోకెన్లను పంపిణీ చేశామని, ఈ టోకెన్ల ప్రకారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా సర్టిఫికెట్లను అందిస్తున్నట్లు చెప్పారు. 7వ వార్డు పరిధిలో 255 టోకెన్లు జారీ చేసినట్లు వివరించారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, టౌన్ బ్యాంక్ చైర్మన్ రాంగణేష్, నగర పాలక, రెవెన్యూ అధికారులు, వలంటీర్లు, గృహసారథులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సురక్ష సర్టిఫికెట్లు

బంగారుపాళెం: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరడమే జగనన్న సురక్ష ధ్యేయమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. శనివారం బంగారుపాళెం గ్రామ సచివాలయం-1 ఆవరణలో సర్పంచ్ ఉమాదేవి అధ్యక్షతన జగనన్న సురక్ష గ్రామ సభను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయంలో ప్రభుత్వ సేవలకు సంబంధించి 11 రకాల సర్టిఫికెట్లను ప్రజలకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన నవరత్న పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరికీ పథకాలను అందజేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. అనంతరం జగనన్న సురక్ష పాకెట్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, ఎంపీటీసీ ఉషా, స్పెషల్ ఆఫీసర్ విజయమోహన్, తహసీల్దార్ బెన్నురాజ్, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర పాల్గొన్నారు.



గుడిపాల: వసంతాపురంలో సర్టిఫికెట్లు ఉచితంగా తీసుకున్న మహిళలు



ఐరాల: సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎంపీడీఓ నాగరాజు

తవణంపల్లె: మండలంలోని అరగొండ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ప్రారంభించారు. అనంతరం అరగొండ సచివాలయంలో 440 సర్టిఫికెట్లు అందించినట్లు వివరించారు. నెల రోజులపాటు ప్రతి సచివాలయంలో అధికారులు పర్యటించి సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. అనంతరం పలువురికి మంజూరు చేసిన ధృవపత్రాలు పంపిణీ చేశారు.

201 మందికి సర్టిఫికెట్లు

గుడిపాల: జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికీ సేవలు అందించనున్నట్లు నియోజకవర్గ స్పెషలాఫీసర్ రవి కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని వసంతాపురం సచివాలయంలో శనివారం స్థానిక సర్పంచ్ రజినీకాంత్ ఆధ్వర్యంలో జగనన్న సురక్షా కార్యక్రమం నిర్వహించారు. రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సేవలను ఇంటి వద్దకే అందించాలనే లక్ష్యంతో 11 రకాల సేవలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ రమ్య మాట్లాడుతూ ప్రభుత్వం వలంటీర్ల ద్వారా వెళ్లి ఇంటి వద్దకే అందించనున్నట్లు చెప్పారు. తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్, మండల స్పెషలాఫీసర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి, డెప్యూటీ సర్వేయర్ వంశీకృష్ణ, ఆర్ఐ రమాసాయి, వీఆర్‌ఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సాయిక్రిష్ణ, శిలంబరసన్, వెంకటేష్ రెడ్డి, సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచితంగా సేవలు

ఐరాల: జగనన్న సురక్షతో అర్హులైన ప్రజలకు 11 రకాల సేవలు ఉచితంగా అందజేస్తున్నట్లు ఎంపీడీఓ నాగరాజు, తహసీల్దార్ సుశీలమ్మ తెలిపారు. మండలంలోని చిగరపల్లె, 35 యర్లంపల్లె సచివాలయంలో శనివారం వారు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నెల రోజులపాటు జగనన్న సురక్ష కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు జగనన్న సురక్ష సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాసులు, సర్పంచులు రఘు, స్వప్న, మల్లీశ్వరి, పంచాయతీ కార్యదర్శులు సుబ్బారెడ్డి, మౌనిక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే 'సురక్ష' సర్టిఫికెట్లు



అయ్యప్పగారిపల్లెలో సర్టిఫికెట్లు అందుకున్న మహిళలు

పూతలపట్టు: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా తక్కువ సమయంలో ఇంటి వద్దకే సర్టిఫికెట్లను అధికారులు అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం అయ్యప్ప గారి పల్లె, పేట అగ్రహారం పంచాయతీల్లో అధికారులు ప్రారంభించారు. వారం ముందు సురక్ష యాప్‌లో నమోదు చేసుకున్న వివరాల మేరకు, అధికారులు నాయకులు సర్టిఫికెట్లను అందజేశారు. పేటఅగ్రహారం పంచాయతీలో 287 సేవలకోసం అర్జీలు అందగా అందులో 213 సేవల సర్టిఫికెట్లను అందజేశారు. అయ్యప్పగారి పల్లి పంచాయతీలో 199 సేవలకు అర్జీలు నమోదు అయితే అందులో176 సేవల ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు, జయచంద్రా రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జాన్ విక్టర్, ఎంపీడీవో గౌరీ, తహసీల్దార్ విజయ భాస్కర్, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ వైద్య సేవలు అందాలి



ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో ప్రభావతి

యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పేదలందరికీ వైద్య సేవలు అందాలని డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రభావతి సూచించారు. ఆమె శనివారం మండలంలోని జంగాలపల్లెలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో వైద్యులు గ్రామీణ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను డీఎంహెచ్‌వో తనిఖీ చేశారు. అనంతరం రోగులతో మాట్లాడుతూ మందులు, సేవలు ఉచితంగా ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక రోగికి చికిత్సలు అందించి మందులు ఉచితంగా ఇవ్వాలని సూచించారు. ప్రతి గర్భిణి తప్పనిసరిగా ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పు అయ్యేలా వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనిల్‌కుమార్ నాయక్, ఎపడమాల జిస్ట్ శ్రీవాణి, సీహెచ్ఓ లక్ష్మీనారాయణ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



పైమాఘంలో పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి మోహన్‌వేలు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

తవణంపల్లె: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తామని వైద్యాధికారులు మోహన్‌వేలు, వినయ్ తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని టి.పుత్తూరులో, పైమాఘంలో వేర్వేరుగా రెండు 104 మొబైల్ క్లినిక్‌ల ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. రెండు గ్రామాల్లో డాక్టర్లు గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్‌వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అర్థవంతంగా బోధించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ దామోదర్‌నాయుడు

ఐరాల: విద్యార్థులకు అర్థవంతమైన, సులభ పద్ధతుల్లో విద్యా బోధన చేయాలని ఎంఈఓ దామోదర్‌నాయుడు సూచించారు. మండలంలోని చెంగనపల్లె ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వసతులు, జగనన్న విద్యాకానుకలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న గోరుముద్దలో భాగంగా మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని వంట నిర్వాహకులకు సూచించారు. పెండింగ్ లేకుండా విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు అందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

శేష వాహనంపై శ్రీరామచంద్రమూర్తి దర్శనం



శేష వాహనంపై ఊరేగుతున్న శ్రీరామచంద్రమూర్తి



శ్రీరాముడి ఊంజల్‌సేవలో పాల్గొన్న భక్తులు

తవణంపల్లె: మండలంలోని టి.పుత్తూరు కోదండరాముల దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శేష వాహనంపై శ్రీరామచంద్రమూర్తి విహరిస్తూ భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయంలో అర్చకులు సీతారామలక్ష్మణులు, ఆంజనేయస్వామికి అభిషేకం, పూజలు, ధీపధూపనైవేద్యం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఉభయదారులు స్వామికి తిరుమంజనం, పాలాభిషేకం చేయించారు. సాయంకాలం ఉభయదారులు స్వామికి భక్తితో ఊంజల్‌సేవ నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఉభయదారులు సాంబశివారెడ్డి కుటుంబసభ్యులతో శేష వాహన సేవ నిర్వహించారు. ఉభయదారులు స్వామికి ప్రసాదాలు, పట్టువస్త్రాలు, పూజాసామగ్రిని ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. అర్చకులు ఉత్సవమూర్తి శ్రీరాముడికి అభిషేకం, పూజలు, ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం శేషవాహనంపై కొలువుదీరిన శ్రీరామచంద్రమూర్తి పురవీధుల్లో ఊరేగారు. భక్తులు స్వామికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

నేడు సీతారాముల కల్యాణోత్సవం

టి.పుత్తూరు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామికి తిరుమంజనం, పాలాభిషేకం, మధ్యాహ్నం సీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం కల్యాణతిరుక్కోణం, ఊంజల్‌సేవ, రాత్రిలో గరుడ వాహన సేవ ఉభయదారులతో నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సిద్ధేశ్వర రెడ్డి తెలిపారు.

దోమల నివారణపై అవగాహన ర్యాలీ



సంతగేటు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

యాదమరి: దోమల నివారణపై ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సంతగేటులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం సంతగేటు గ్రామంలో వైద్యులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు, వైద్య సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యులు అనిల్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ నివాస గృహాల వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అపరిశుభ్రంగా ఉంటే దోమలు విజృంభిస్తాయని, తద్వారా డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మీనారాయణ, ఆస్పత్రి ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రాగి పంటపై రైతులకు అవగాహన



మాట్లాడుతున్న ఏడీ మధుసూదన్ రెడ్డి

గుడిపాల: రాగి పంటను విస్తృతంగా సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. వసంతాపురం రైతుభరోసా కేంద్రంలో ఆయన శనివారం అగ్రికల్చర్ అసిస్టెంట్‌లకు సమావేశం నిర్వహించారు. ఏడీ మాట్లాడుతూ అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవ సంవత్సరం సందర్భంగా రైతులకు సబ్సిడీపై రాగులు అందిస్తున్నట్లు వివరించారు. వరి పంటకు బదులు రాగులు పండించే విధంగా రైతులకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. మండలంలో 250 హెక్టార్లలో రాగి పంటను పండించే విధంగా చూడాలని చెప్పారు. రాగుల్లో పోషక విలువలు అధికంగా ఉంటాయని సూచించారు. ప్రభుత్వమే కిలో రాగులను రూ.38కి కొనుగోలు చేస్తుందని వారికి తెలియజేయాలన్నారు.

ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే అయినా మీ గడప తొక్కారా?



వృద్ధురాలికి పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బాబు

తవణంపల్లె: ''ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే అయినా మీ గడపకు వచ్చారా..మీ బాగోగులు తెలుసుకున్నారా... జగనన్న ప్రజలకు మేలు చేశారు కాబట్టి మీ ముంగిటకు వచ్చాం. జగనన్న ప్రతి ఒక్కరు ఆశీర్వదించి ఓట్లు వేయాలి.'' అని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఎగువ కారకాంపల్లె, కారకాంపల్లె, కారకాంపల్లె దళితవాడ, చింతమాకుల పల్లెలో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. నవరత్నాల కింద ప్రజలకు మరింత లబ్ధి చేకూరాలంటే జగనన్నను గుర్తు పెట్టుకొని ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. వలంటీర్లు, జగనన్న సారథులు, వచ్చే ఎన్నికల్లో మీరే కీలకపాత్ర పోషించాలన్నారు. వలంటీర్ల పనితీరు మెరుగుపరుచుకొని ప్రజలకు సేవ చేసి అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. సచివాలయ సిబ్బంది పార్టీ నాయకులు, ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కార్యాలయానికే పరిమితం కాకుండా ప్రజల్లో తిరుగుతూ, సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు.


ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలు

గ్రామాల్లో ప్రజలు ఇంటి పట్టాలు, పక్కా గృహాలు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. రోడ్లు బాగు చేయాలని, డ్రైనేజీ కాలువలు, సిమెంటు రోడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కరెంటు స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. చింతమాకులపల్లెలో సప్లయ్ చానల్‌కు రక్షణ గోడ కట్టించాలని, డ్రైనేజీ కాలువ నిర్మించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్‌కలాం, తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి, భూరీసర్వే డీటీ వెంకటరమణ, ఏఈ ప్రవీణ్, ఏపీఎం రవి, ఏపీఓ లలిత, పీఆర్ఏఈ గురువారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఓ ఈశ్వర్, ట్రాన్స్‌కో ఏఈలు కిరణ్, కిషోర్, సర్పంచ్ భాస్కర్‌నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సి.హరిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గాంధీబాబు, పరమేశ్వర రెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, రవిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మధుకుమార్, రవిప్రసాద్, చరణ్, రాజశేఖర్ రెడ్డి, విక్రమ్‌రెడ్డి, మాధవనాయుడు, సుజిత్ రెడ్డి, వలంటీర్లు, గృహసారథులు పాల్గొనన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం



పీహెచ్‌సీలో వైద్యాధికారులను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూర్ణలత

ఐరాల: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శనివారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారులు ప్రవీణ్‌కుమార్, పూర్ణలతలను వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వైద్యులను ప్రజలు ప్రత్యక్ష దైవాలుగా భావిస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకితభావంతో సేవలందించాలని వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.

ఇంటి ముంగిటకే వైద్య సేవలు

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఇంటి ముంగిటకే వైద్యసేవలు అందిస్తోందని స్థానిక డాక్టర్ పూర్ణలత అన్నారు. మండలంలోని పేరయ్యగారిపల్లెలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వైద్య శిబిరంలో డాక్టర్ 80 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ఆపరేషన్ చేయించుకున్న వారి ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమాల్లో సీహెచ్ఓ సుగుణవతి, పీహెచ్ఎన్ జీవకళ, ఎల్‌డీసీ ఉమాపతి, హెల్త్ సూపర్‌వైజర్ జయశంకర్, పీహెచ్ఎన్ జీవకళ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

గ్రామ సంఘాలతో మండల సమాఖ్య అభివృద్ధి



సమావేశంలో ప్రసంగిస్తున్న సర్పంచ్ రజినీకాంత్

గుడిపాల: గ్రామైక్య మహిళా సంఘాలు అభివృద్ధి చెందితేనే మండల సమాఖ్య మరింత అభివృద్ధి చెందుతుందని కనుక ఆయా సంఘాల లీడర్లు, సభ్యులు తమ సంఘాలను మరింతగా బలోపేతం చేసుకోవడానికి కృషిచేయాలని సర్పంచ్ రజినీకాంత్, వెలుగు సీసీ హేమచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని వసంతాపురంలో ఉన్న మహిళాసంఘాలకు శనివారం సర్పంచ్ రజినీకాంత్ అధ్యక్షతన వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తీసుకున్న రుణాలను వాయిదాల్లో సకాలంలో చెల్లిస్తే వడ్డీలేని రుణాలు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్రలు సరస్వతి, ఎస్తర్‌లు పాల్గొన్నారు.

గ్రామసమాఖ్య నూతన కమిటీ ఎంపిక

గ్రామసమాఖ్య నూతన కమిటీని సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒకటో వీవో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలుగా రాధిక, కార్యదర్శిగా దివ్య, కోశాధికారిగా శేషమ్మ, రెండవ వీవో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిగా సునంద, కార్యదర్శిగా జ్యోతి, కార్యదర్శిగా రమ్యను ఎన్నుకున్నారు.

క్లుప్తంగా

టన్ను రూ.13 వేలుకు కొనుగోలు చేయాల్సిందే



బంగారుపాళెంలో ర్యాంప్‌లను తనిఖీ చేస్తున్న ఏడీ కోటేశ్వర్‌రావు

బంగారుపాళెం: కలెక్టర్ ఆదేశాల మేరకు తోతాపురి రకం మామిడి కాయలు టన్ను రూ.13 వేలుకు కొనుగోలు చేయాలని, అలా కొనుగోలు చేయని ఫ్యాక్టరీ, ర్యాంప్, మండీ యజమానులపై తగిన చర్యలు తప్పవని ఉద్యానశాఖ సహాయ సంచాలకులు కోటేశ్వర్‌రావు తెలిపారు. ఆయన శనివారం సాయంత్రం మార్కెట్ యార్డులోని మామిడి మండీలు, ర్యాంప్‌లను తనిఖీ చేశారు. మామిడి రైతులకు తోతాపురి టన్నుకు రవాణాచార్జిలతో కలిపి రూ.13 వేలకు చెల్లించాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాలను పాటించని యజమానుల మండీలు, ర్యాంప్‌లు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

తలుపుతట్టిన పింఛన్



చింతలగుంటలో పింఛన్ నగదు అందజేస్తున్న వలంటీర్

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలంలో శనివారం పింఛన్ల పంపిణీ వేగంగా సాగింది. వలంటీర్లు వేకువజాము నుంచే లబ్ధిదారుల తలుపుతట్టి పింఛన్ నగదును అందజేశారు. దీంతో పలు పంచాయతీల్లో 90 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయింది.

వరసిద్ధునికి రూ.లక్ష విరాళం



ఆలయ అధికారులకు విరాళం అందిస్తున్న దాత కుటుంబ సభ్యులు

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళాన్ని బెంగళూరుకు చెందిన సుందర్ ఆలయ అధికారులకు అందించారు. శనివారం రాత్రి దాత కుటుంబ సభ్యులు స్వామివారి దర్శనార్థం విచ్చేసి ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేష్ వద్ద విరాళం అందించారు. వారికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నాగరాజు

ఐరాల: గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎంపీడీఓ నాగరాజు సూచించారు. ఆయన మండలంలోని 35 యర్లంపల్లె సచివాలయాన్ని శనివారం సందర్శించారు. రికార్డులను, సంక్షేమ పథకాల పోస్టర్లను, అర్హుల జాబితాలను పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ స్పందనలో వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించేలా చూడాలని, లేని పక్షంలో ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గృహనిర్మాణ పనులను వేగవంతం చేయాలని చెప్పారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని సూచించారు.

సీఎం పర్యటనను జయప్రదం చేద్దాం

చిత్తూరు కార్పొరేషన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక వైస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. స్వాగత ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, డిప్యూటీమేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, నాయకులు రాహుల్‌రెడ్డి, జ్ఞానజగదీష్, ఎల్‌బీఏ లోకేష్‌రెడ్డి, జనార్దన్, ప్రసాద్‌రెడ్డి, త్యాగ, సంపత్, శ్రీధర్‌రెడ్డి , జేసీఎస్ కన్వీనర్లు రాంగణేష్, కోలాకిరణ్ పాల్గొన్నారు.

పంటల బీమా నిధులు మంజూరు

తవణంపల్లె: వాతావరణ ఆధారిత పంటలకు వైఎస్సార్ ఉచిత బీమా పథకం కింద 3834 మంది రైతులకు రూ.44,50,232 మంజూరైనట్లు వ్యవసాయాధికారి జి.ప్రవీణ్ తెలిపారు. గతేడాది ఖరీఫ్‌లో 3834 మంది రైతులు 4183 ఎకరాల్లో వేరుశనగ పంట సాగు చేశారు. వీరు వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద నమోదు చేసుకున్నారు. ఈ రైతులకు పంట నష్టపరిహారం నిధులు మంజూరైనట్లు వివరించారు. ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తుందన్నారు.